పత్రిక ప్రకటన

తేది:18.02 2020

అమరావతి

## కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణపై సిఎస్ అధ్యక్షతన వర్కింగ్ కమిటీ సమావేశం

అమరావతి,18 ఫిబ్రవరి: రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ అంశంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని అధ్యక్షతన ఏర్పాటైన వర్కింగ్ కమిటీ సమావేశం మంగళవారం అమరావతి సచివాలయంలో జరిగింది. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించేందుకు గతంలో ప్రభుత్వం జిఓయం(గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ను ఏర్పాటు)ను ఏర్పాటు చేయగా ఈ వర్కింగ్ కమిటీ వచ్చే మార్చి 31లోగా జిఓయంకు నివేదిక మర్పించాల్సి ఉన్న నేపథ్యంలో ఈ కమిటీ వివిధ అంశాలపై మరొకసారి సమావేశమై చర్చించింది. ఈ సందర్భంగా సిఎస్ నీలం సాహ్ని మాట్లాడుతూ ప్రతి శాఖలోను ఎంతమంది ఈ విధంగా కాంట్రాక్టు విధానంలో పనిచేస్తుందీ స్పష్టంగా గుర్తించి నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో ఆలస్యం చేయకుండా సకాలంలో నివేదిక ఇచ్చేందుకు వీలుగా వర్కింగ్ కమిటీ సభ్యులు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల వివరాలను నంబరు స్టేట్ మెంట్ల ప్రకారం కొంత వరకూ గుర్తించడం జరిగిందని ఇంకా పూర్తి వివరాలను ఆయా శాఖాధిపతులు నిర్ధారించి ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు.

ఈ సమావేశంలో అటవీ పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, సర్వీసెస్ శాఖ కార్యదర్శి శశిభూషణ్ కుమార్, న్యాయశాఖ కార్యదర్శి జి.మనోహర్ రెడ్డి, ఆరోగ్యశ్రీ సిఈఓ మల్లిఖార్జున్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

**గమనిక : పత్రికా ప్రకటనకు సంబంధించిన ఫోటోలు జతచేయడమైనది**

**జారీచేసిన వారు: ప్రచార విభాగం, సమాచార పౌర సంబంధాల శాఖ- వెలగపూడి సచివాలయం**

.........